## ః ధనుర్మాసోత్సవమ్ ః శ్రీ ఆండాళ్ శ్రీవ్రత సంకీర్తనలు ః

ః రచన : శ్రీమతి తెలికిచర్ల కందాడై సీతమ్మ గారు – 11.01.2022 ః

ః సంగీతం : శ్రీ గరిమెళ్ళ బాలకృష్ణ ప్రసాద్, ఆస్థాన విద్వాంసులు, తి.తి.దే. ః

ః గానం : శ్రీ కె. ఉదయ భాస్కర్ మరియు శ్రీమతి జి. లావణ్య బృందం ః

ః శ్రీ అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు, తి.తి.దే. ః

**01.** పల్లవి : ఆశ్రయించని అరుల జయించెడి అలరు గుణ భరిత కృష్ణా ।
విశ్వ రక్ష నినుపాడి వస్తువులు వేడుక గొనుటయె చాలదుగా ॥
॥ ఆశ్రయించని ॥

**02.** చరణం : లోకులెల్ల నిను పొగడెడి రీతిగ నీ కళ్యాణ గుణములచే ।
వీకతోడ మేలైన బహుమతులు ప్రీతిమాకు దయసేయవలె ॥
॥ ఆశ్రయించని ॥

**03.** చరణం : కంకణమ్ములను భుజ కీర్తులను కమ్మలు కర్ణ సుమమ్ములను ।
వంకబెట్టకను పాదాభరణముల్ వలిపెము లొసగుము వాదేల ॥
॥ ఆశ్రయించని ॥

**04.** చరణం : క్షీరాన్నమును మునుగగ నేతిని చేరిచి మోచేయి దిగజార ।
సారసాక్ష మముగూడి భుజింపగ సకల పాపములు సమయునుగా ॥
॥ ఆశ్రయించని ॥

\- - -